teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి: 04 | సంచిక: 274 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | పేజీలు : 8 | శుక్రవారం 10 ఏప్రిల్ 2026 | వెల : 5-00

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad

## గురుకులాల్లో ప్రవేశాలకు భారీ స్పందన

- ఇప్పటికే 45 వేల దరఖాస్తులు
- ఇంటర్ మొదటి ఏడాది అడ్మిషన్లు
- కేజీబీవీలు, గురుకులాల్లో సీట్ల కోసం పోటీ

2





# గోదావరి పుష్కరాలపై ప్రభుత్వం నజర్

- సచివాలయంలో సీఎస్ ఉన్నత స్థాయి సమీక్ష
- కందకుర్తి నుంచి భద్రాచలం వరకు భారీ ఏర్పాట్లు
- భక్తుల రద్దీని తట్టుకునేలా మౌలిక సదుపాయాలు

హైదరాబాద్, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్):

రానున్న గోదావరి పుష్కరాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ మేరకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై సచివాలయంలో అధికారులతో సీఎస్ ఉన్నతస్థాయి సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశానికి దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. పుష్కరాల సమయంలో లక్షలాది మంది భక్తులు గోదావరి తీరం వైపు తరలివచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఈ మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. నిజామాబాద్ జిల్లా కందకుర్తి నుంచి బాసర, భద్రాచలం వరకు గోదావరి పరివాహక ప్రాంతం విస్తరించి ఉంది. మొత్తం 8 జిల్లాల్లో - మిగతా 2లో



## బీసీ మహిళల వాటా ఏది?

ఈ నెల 16న చలో ఢిల్లీ

కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీ ఎంపీ వీహెచ్



న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్):

మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ ఉప కులాలకు న్యాయం జరగకుంటే దేశవ్యాప్త ఉద్యమం చేపడతామని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వీ. హనుమంతరావు హెచ్చరించారు. గురువారం గాంధీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై, ప్రధాని - మిగతా 2లో

## షెడ్యూల్ ప్రకారమే ఇంటర్ ఫలితాలు

- ఇంటర్ ఫలితాలపై క్లారిటీ
- తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని విద్యాశాఖ విజ్ఞప్తి
- సోషల్ మీడియా వార్తలపై ప్రభుత్వం స్పష్టత
- మూల్యాంకనం తర్వాతే ఫలితాల ప్రకటన
- ఆందోళన చెందవద్దన్న విద్యాశాఖ అధికారులు




తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్):

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల విడుదలను ఉద్దేశపూర్వకంగానే ఆలస్యం చేస్తున్నారంటూ, సామాజిక మాధ్యమాలలో కొన్ని తప్పుడు వార్తలు ప్రచారం అవుతున్నాయి. కానీ, ఇందులో ఎటువంటి వాస్తవము లేదు. ఇంటర్మీడియట్ ఫలితాల ప్రకటన నిర్ణీత షెడ్యూల్ ప్రకారం జరుగుతుందని, తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ స్పష్టం చేసింది. ఇంతకుముందు కూడా ఎప్పుడు ఏప్రిల్ మొదటి వారంలో ఫలితాలు విడుదల కాలేదు.

- మిగతా 2లో



## ఓయూలో సెంటర్ ఫర్ ఆస్ట్రేలియన్ స్టడీస్


- అంతర్జాతీయ పరిశోధనలకు సరికొత్త వేదిక
- ఆస్ట్రేలియా సంస్థలతో కీలక భాగస్వామ్యం
- ఆస్ట్రేలియా ప్రతినిధులతో ఓయూ అధికారుల కీలక భేటీ

## మంత్రిలా కాదు.. "రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ఓనర్లా మాట్లాడుతున్నారు"



- ప్రభుత్వ భూమైతే బౌన్సర్లు ఎందుకు..?
- నాదర్‌గుల్ కబ్జాపై హైడ్రాను ప్రశ్నించిన హరీష్
- పొంగులేటిపై హరీష్ రావు ఫైర్

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పట్టుబడిన రోలెక్స్ వాచీలు




- వాచీల విలువ రూ. 30 కోట్లు
- అక్రమంగా తరలిస్తున్న 30 ఖరీదైన వాచీల సీజ్




## ఇంటి వద్దకే పర్మినెంట్ ఆర్సీ

- రేపటి నుంచే శాశ్వత రిజిస్ట్రేషన్ల ప్రక్రియ
- ఏప్రిల్ 11 నుంచి ఫుల్ ఫ్లెడ్జ్‌గా రిజిస్ట్రేషన్లు
- డీలర్ పాయింట్‌లోనే రిజిస్ట్రేషన్ సేవలు
- ఆర్టీఏ కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలు తప్పినట్లే


## గులాబీ గూటికి మాజీ మంత్రి?



- ఈ నెల 27న కేసీఆర్ సమక్షంలో చేరికకు ముహూర్తం
- జీవన్ రెడ్డికి బీఆర్ఎస్ కీలక ఆఫర్
- సెక్రటరీ జనరల్ పదవి ఇచ్చే అవకాశం

జగిత్యాల, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్):

జగిత్యాల జిల్లాలో రాజకీయంగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి నివాసానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వయంగా వెళ్లి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ పరిణామం జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. జగిత్యాలకు చేరుకున్న కేటీఆర్‌కు బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. దరూర్ నుంచి భారీ బైక్ ర్యాలీగా కార్యకర్తలు ఆయనతో కలిసి జీవన్ రెడ్డి ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు సీఎం సీఎం అంటూ - మిగతా 2లో



## వరి కొనుగోలుపై కేంద్రానికి మంత్రి ఉత్తమ్ లేఖ

- బాయిల్డ్ రైస్ టార్గెట్ పెంచాలని డిమాండ్
- రైతులకు ఎంఎస్పీ దక్కాలంటే అదనపు కోటా
- రాష్ట్ర ఆందోళనను వివరించిన మంత్రి

## వేసవి రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

- ఏప్రిల్ 10 నుంచి 17 వరకు స్పెషల్ ట్రైన్లు
- తిరుపతి, కాకినాడ మార్గాల్లో అదనపు ట్రిప్పులు
- ప్రయాణికులకు రైల్వే అధికారుల సూచన
- ప్రత్యేక రైళ్ల షెడ్యూల్‌ను ప్రకటించిన రైల్వే శాఖ



# ఇంటి వద్దకే పర్మినెంట్ ఆర్సీ

**తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్):**
తెలంగాణ రవాణా శాఖ వాహనదారులకు గుడ్ న్యూస్ చెప్పింది. రిజిస్ట్రేషన్ సేవలు ఆన్ లైన్ ద్వారా అందించాలనే సంకల్పంతో ఇప్పటికే తాత్కాలిక రిజిస్ట్రేషన్లు ఆన్ లైన్ లో జరుగుతున్నాయి. రేపటి నుంచి శాశ్వత రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతున్నట్లు రవాణా శాఖ తెలిపింది. అంటే రేపటి నుంచి ఆన్ లైన్ లోనే పర్మినెంట్ ఆర్సీ (రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్) జారీ చేయనున్నారు.
తెలంగాణ రవాణా శాఖ కేంద్ర వాహన్ పోర్టల్ లో చేరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పటికే వాహన్ పోర్టల్ ద్వారా తాత్కాలిక రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. 2026 మార్చి 23 నుంచి సేవలు అమల్లోకి వచ్చాయి. ఈ క్రమంలో ఇప్పటికే సుమారు వెయ్యి మంది డీలర్లకు శిక్షణ పూర్తయింది. 346 ఫైనాన్షియల్ ఇంటిగ్రేషన్లు పూర్తి చేశారు. 671 డీలర్లకు అధికారం, పోర్టల్‌లో చేర్చారు.
రాష్ట్రవ్యాప్తంగా వికేంద్రీకృత సేవలు అందుబాటులోకి వచ్చినట్లు రవాణా శాఖ పేర్కొంది. దశలవారీగా సిస్టమ్ బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు ఆన్ లైన్ లో 33 వేల తాత్కాలిక ఆర్సీ లు జారీ చేశారు. ఏప్రిల్ 11 నుంచి శాశ్వత రిజిస్ట్రేషన్లు ప్రారంభం అవుతుందని తెలిపారు.




నెక్స్ట్‌జెన్ ఎమ్-పరివాహన్ యాప్ లో ఆర్సీ, డీఎల్ డౌన్‌లోడ్ సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. మరిన్ని సేవలు త్వరలో యాప్‌లో అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. దీంతో డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్‌లో కీలక ముందడుగు పడినట్లు తెలిపారు. ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియతో పారదర్శకత పెంపు, ప్రాసెసింగ్ టైమ్ తగ్గింపు మొదలైన ప్రయోజనాలున్నట్లు చెప్పారు. పౌరులకు సులభమైన సేవలే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## వేసవి రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

**సికింద్రాబాద్, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్):**
వేసవి సెలవుల నేపథ్యంలో ప్రయాణికుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా సౌత్ సెంట్రల్ రైల్వే అదనపు ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. చర్లపల్లి, కాచిగూడ, సికింద్రాబాద్, వంటి ప్రధాన స్టేషన్ల నుంచి తిరుపతి, తిరుచానూరు, అనకాపల్లి, కాకినాడ తదితర ప్రాంతాలకు ఈ స్పెషల్ ట్రైన్లు నడుస్తాయి. ఈ ప్రత్యేక రైళ్లు ఏప్రిల్ 10 నుంచి 17 వరకు వివిధ తేదీల్లో అందుబాటులో ఉంటాయి. ప్రయాణికుల సౌకర్యార్థం అదనపు ట్రిప్స్‌ను కూడా ఏర్పాటు చేశారు. ముఖ్యంగా తిరుపతి, కాకినాడ, నాందేడ్, ధర్మవరం, మైసూరు వంటి కీలక మార్గాల్లో ఈ సేవలు అందించనున్నారు. రైల్వే అధికారులు తెలిపిన ప్రకారం, ఈ స్పెషల్ ట్రైన్స్ ద్వారా ప్రయాణికులకు సౌకర్యవంతమైన, ఒత్తిడి లేని ప్రయాణాన్ని అందించడం లక్ష్యమని పేర్కొన్నారు. ముందుగానే టికెట్లు బుక్ చేసుకుని ప్రయాణాన్ని సులభతరం చేసుకోవాలని సూచించారు. వేసవి రద్దీని తగ్గించడంతో పాటు ప్రాంతీయ కనెక్టివిటీని మెరుగుపర్చడంలో ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని రైల్వే అధికారులు వెల్లడించారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు భారీ స్పందన

**తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్):**



తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలోని జూనియర్ కళాశాలలు, కేజీబీవీల్లో 2026-27 విద్యాసంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ మొదటి ఏడాది ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతోంది. ఈ ప్రవేశ పరీక్షకు (టీజీఆర్జేసీ - సెట్ 2026) దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 15ను చివరి తేదీగా నిర్ణయించారు.

**భారీగా దరఖాస్తులు**
రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 35 తెలంగాణ గురుకుల జూనియర్ కళాశాలలతో పాటు 93 కేజీబీవీలలోని ఇంగ్లీషు మీడియం సీట్ల కోసం (ఎంపీసీ /బైపీసీ /ఎంఈసీ /సీఈసీ గ్రూపులు) ఈ పరీక్ష నిర్వహిస్తున్నారు. ఈ ప్రవేశాల కోసం విద్యార్థుల నుంచి భారీ స్పందన లభిస్తోంది. ఇప్పటి వరకు సుమారు 45 వేల మంది విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. అర్హులైన విద్యార్థులకు మే 3న ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నారు. పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి కోరారు.

**దరఖాస్తు విధానం**
పరీక్ష రాసేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ https://tgrjc.cgg.gov.in/ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చు. అదనపు సమాచారం లేదా సందేహాల కోసం విద్యార్థులు వెబ్‌సైట్‌లోని ఇన్ఫర్మేషన్ బులెటిన్‌ను చూడవచ్చు. ఇతర సహాయం కోసం 7842991708 లేదా టోల్ ఫ్రీ నంబర్ 18004252428 ను సంప్రదించవచ్చు. అర్హత కలిగిన విద్యార్థులు గడువు ముగిసే లోపు, అంటే ఏప్రిల్ 15 లోపు దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు సూచించారు.

## షెడ్యూల్ ప్రకారమే ఇంటర్ ఫలితాలు

-**మొదటిపేజీ తరువాయి**
గతంలో ఫలితాలు విడుదలైన తేదీలు:
2014 - మే 3
2015 - ఏప్రిల్ 22
2016 - ఏప్రిల్ 22
2017 - ఏప్రిల్ 16
2018 - ఏప్రిల్ 13
2019 - ఏప్రిల్ 18
2020 - జూన్ 18 (కోవిడ్ కారణంగా అందరినీ పాస్ చేయటం జరిగింది)
2021 - జూన్ 28 (కోవిడ్ కారణంగా అందరినీ పాస్ చేయటం జరిగింది)
2022 - జూన్ 28
2023 - మే 9
2024 - ఏప్రిల్ 24
2025 - ఏప్రిల్ 22




ఇక్కడ గమనించాల్సింది ఏమిటంటే, జవాబు పత్రాల మూల్యాంకనం, ఇతర అంశాలను బట్టి ఫలితాల విడుదల అయ్యే తేదీలు ప్రతి ఏటా మారుతుంటాయి. అదే విధంగా, ఈ సంవత్సరం కూడా కొనసాగుతుంది. మూల్యాంకన సమయాన్ని బట్టి, ఫలితాల విడుదల ప్రకటన చేస్తారు. ఇంటర్మీడియట్ ఫలితాల విషయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా విద్యాశాఖ ఇచ్చే అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని కోరుతున్నాము. సామాజిక మాధ్యమాలలో ప్రచారమయ్యే తప్పుడు వార్తలను నమ్మవద్దని విద్యాశాఖ విజ్ఞప్తి చేసింది.

## మంత్రిలా కాదు..
## "రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ఓనర్లా మాట్లాడుతున్నారు"

హైదరాబాద్, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి టార్గెట్‌గా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పొంగులేటి రాష్ట్రానికి మంత్రిలా కాకుండా రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అధినేతలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. శాసనసభ సాక్షిగా పొంగులేటి తన సహచర మంత్రుల అవినీతిని అంగీకరించారని పేర్కొన్నారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమాలను సభలో ఒప్పుకున్నారని, నాలుగు ప్రభుత్వ శాఖలు విచారణ జరిపి నివేదిక ఇచ్చినా, నోటీసులు జారీ చేసినా తనకు సంబంధం లేదనడం పొంగులేటి ద్వంద్వ నీతికి నిదర్శనమని మండిపడ్డారు. పొంగులేటి తన పొగరు తగ్గించుకోవాలని, ఆయన అక్రమాలను భవిష్యత్తులో మరిన్ని బయటపెడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన పేరును 'పొంగులూటీ' అని సంబోధిస్తూ హరీశ్ రావు సెటైర్లు వేశారు.

**ప్రభుత్వ భూమే అయితే బౌన్సర్లు ఎందుకు**
ప్రభుత్వ భూముల కబ్జాపై హరీష్‌రావు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వ భూములు కబ్జా అవుతుంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా ఏం చేస్తోందని నిలదీశారు. నాదర్‌గుల్‌లో ఉన్నవి ప్రభుత్వ భూములే అయితే పొంగులేటి అక్కడ బౌన్సర్లతో కాపలా పెట్టాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. శిల్ప, ఏక్యా వంటి సంస్థల్లో పొంగులేటి కుమారుడికి వాటా లేదా అని ఆయన నిలదీశారు. 2016లోనే నాదర్‌గుల్ భూములను ప్రభుత్వం నిషేధిత జాబితాలో పెట్టిందని హరీష్‌రావు గుర్తు చేశారు. అలాంటి భూములపై ఇప్పుడు జరుగుతున్న అక్రమాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి పొంగులేటి అక్రమ సంపాదనపై తాము వెనక్కి తగ్గబోమని, ప్రజాక్షేత్రంలో ఎండగడతామని మాజీ మంత్రి హరీష్‌రావు స్పష్టం చేశారు.

## సే నో టు డ్రగ్స్

**యువతకు నైనా జైస్వాల్ పిలుపు**
**వైఐఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన**




**హైదరాబాద్, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్):**
క్రమశిక్షణ, లక్ష్యసాధనతో ముందుకు సాగాలని అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి డా. నైనా జైస్వాల్ అన్నారు. యూత్ ఫర్ ఇన్‌క్లూజివ్ అండ్ సస్టైనబుల్ సొసైటీ (వైఐఎస్ఎస్) ఆధ్వర్యంలో యూత్ ఫెస్ట్ పేరిట "సే నో టు డ్రగ్స్" అనే అంశం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నైనా జైస్వాల్ మాట్లాడుతూ విజయవంతమైన జీవితానికి ఆరోగ్యకరమైన అలవాట్లు అవసరమని ఆమె సూచించారు. గౌరవ అతిథిగా హాజరైన విశ్రాంత చీఫ్ ఇంజనీర్ ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ మత్తుపదార్థాలు వ్యక్తిగత ఆరోగ్యాన్ని దెబ్బ తీయడమే కాకుండా కుటుంబాల స్థిరత్వాన్ని, సమాజంలోని శాంతి, అభివృద్ధిని కూడా దెబ్బతీస్తాయని ఆయన స్పష్టం చేశారు. యువత తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బాధ్యతాయుతంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు.
సానుకూల ఆలోచనలు, క్రీడలు, సృజనాత్మక కార్యకలాపాల వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, ఒత్తిడులను ఎదుర్కొనే సమయంలో తప్పుడు మార్గాలను ఆశ్రయించకుండా, సరైన మార్గదర్శకత్వాన్ని పొందాలని ఆయన విద్యార్థులకు సూచించారు. వైఐఎస్ఎస్ వ్యవస్థాపకుడు గౌడ్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ జీవితాన్ని ఆనందంగా గడపడానికి అనేక సృజనాత్మక మార్గాలు ఉన్నాయన్నారు. మంచి అభిరుచులు, సానుకూల దృక్పథం ద్వారా సంతోషకరమైన జీవితం సాధ్యమని ఆయన తెలిపారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులను కోరారు. కామాఖ్య సినిమా దర్శకుడు అభినయ కృష్ణ, నటులు శరణ్య ప్రదీప్, సందీప్ సాండెల్, హీరో విరాట్ కర్ణ కూడా పాల్గొని, విద్యార్థులతో మత్తు పదార్థాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ లక్కి, అధ్యక్షురాలు మేఘనా సభ్యులు శివ యాదవ్, ప్రీతి, లిన్సీ, ఐశ్వర్య, యశోద్, ప్రవీణ్, బన్ని తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలపై ప్రభుత్వం నజర్

-**మొదటిపేజీ తరువాయి**
పుష్కర స్నానాలకు భారీగా జనసంద్రం కనిపించే అవకాశం ఉండటంతో ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ స్పష్టం చేశారు. ఇప్పటికే ముఖ్యమంత్రి ఇచ్చిన సూచనల మేరకు పుష్కరాల ఏర్పాట్లపై సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ ప్రతిపాదనలను కేబినెట్ సబ్ కమిటీకి సమర్పించాలని సూచించారు. అలాగే, ఇప్పటికే నియమించిన ఈఎన్‌సీలు, చీఫ్ ఇంజనీర్ల కమిటీ రూపొందించిన పనులను సమగ్రంగా పరిశీలించాలని సీఎస్ తెలిపారు. పుష్కరాల సమయంలో మౌలిక సదుపాయాలు, భద్రత, రవాణా వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు.

## ఓయూలో సెంటర్ ఫర్ ఆస్ట్రేలియన్ స్టడీస్

**హైదరాబాద్, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్):**
ఉస్మానియా యూనివర్సిటీ అంతర్జాతీయ విద్యా, పరిశోధన రంగాల్లో తన స్థాయిని మరింత బలోపేతం చేసేందుకు ఆస్ట్రేలియా సంస్థలతో భాగస్వామ్యాలను విస్తరించే దిశగా కీలక చర్యలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ఓయూ అంతర్జాతీయ వ్యవహారాల కార్యాలయ డైరెక్టర్ ప్రొఫెసర్ బి. విజయ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆస్ట్రేలియన్ గవర్నమెంట్ ప్రతినిధులు ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ టాన్యా కోష్, ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ డైరెక్టర్ పీయూష్ అవస్థి హాజరయ్యారు. ఈ భాగస్వామ్యంతో పరిశోధన సహకారం, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్, విద్యార్థుల మార్పిడి, గెస్ట్ లెక్చర్లు, ట్విన్నింగ్ ప్రోగ్రామ్‌లు వంటి పలు అంశాలను ఒకే అంతర్జాతీయ రోడ్‌మ్యాప్‌లో సమన్వయం చేయనున్నారు. ఇప్పటికే కొనసాగుతున్న ఫ్యాకల్టీ ఫెలోషిప్‌లు, ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లకు తోడు, ఒకటి నుంచి రెండు నెలల అకడమిక్ రెసిడెన్సీలు, షార్ట్ రీసెర్చ్ ప్రోగ్రామ్‌లు, ఆన్‌లైన్ లెక్చర్లు, వర్క్‌షాప్‌లు నిర్వహించే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ క్రమంలో సెంటర్ ఫర్ ఆస్ట్రేలియన్ స్టడీస్ ను అన్ని భాగస్వామ్యాలకు నోడల్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కేంద్రం ద్వారా అకడమిక్ సంభాషణలు, అంతరశాఖ పరిశోధనలు, అంతర్జాతీయ అవుట్‌రీచ్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విద్యార్థుల కోసం 3+1 (అండర్ గ్రాడ్యుయేట్) మరియు 1+1 (పోస్ట్ గ్రాడ్యుయేట్) మోడల్‌లో ట్విన్నింగ్, డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్‌లను రూపొందిస్తున్నారు. క్రెడిట్ ట్రాన్స్‌ఫర్ విధానాన్ని బలోపేతం చేసి, రెండు యూనివర్సిటీల మధ్య విద్యార్థులకు డిగ్రీల గుర్తింపు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమాలు ఏఐసీటిఈ నిబంధనలు, భారత ఉన్నత విద్య ప్రమాణాలకు అనుగుణంగా అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ డైరెక్టర్లు డాక్టర్ ఎం.ఎ.హమీద్, డాక్టర్ అమంచి నాగేశ్వర్, ప్రొఫెసర్ పరిమళ, ప్రొఫెసర్ అనుపమ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మహిళల వాటా ఏది..?

-**మొదటిపేజీ తరువాయి**
మోడీ తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. నేడు జరగబోయే మహిళా రిజర్వేషన్ బిల్లు చర్చకు అందరూ మద్దతు ఇవ్వాలని కోరుతూనే, అందులో బీసీ మహిళల వాటాపై వీహెచ్ కీలక ప్రశ్నలు సంధించారు. మహిళా బిల్లును మేము స్వాగతిస్తున్నాం, కానీ అందులో మా బీసీ మహిళల వాటా ఏది? సంఖ్య పరంగా బీసీలకు న్యాయం జరగాలి అని ఆయన డిమాండ్ చేశారు. కుల గణనలో తమకు కేటగిరీ రిజర్వేషన్లు కల్పించాలని, రెండోసారి చేస్తామన్న హామీలపై తమకు నమ్మకం లేదని స్పష్టం చేశారు.

**ఈ నెల 16న 'చలో ఢిల్లీ'**
మహిళా రిజర్వేషన్లలో బీసీలకు చోటు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16న 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వీహెచ్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి కులమతాలకు అతీతంగా ప్రతి మహిళా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. "రాజ్యాధికారంలో మా మహిళలకు చోటు కల్పించకుంటే, 'నరేంద్ర మోడీ హటావో - ఓబీసీ బచావో' నినాదంతో ముందుకు వెళ్తాం. నిజమైన పేదలకు లబ్ధి చేకూరడమే మా లక్ష్యం. అని వీ. హనుమంతరావు పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి మాట్లాడుతూ ఓసీ సామాజిక వర్గానికి చెందిన రాహుల్ గాంధీలో మార్పు వచ్చింది, ఆయన బీసీల హక్కుల గురించి మాట్లాడుతున్నారు. కానీ బీసీ అని చెప్పుకునే మోడీ మాత్రం మా గురించి ఆలోచించడం లేదు అని విమర్శించారు. మోడీ ఇప్పటికైనా బీసీల స్థితిగతులపై పునరాలోచించి నిర్ణయం తీసుకోవాలని హితవు పలికారు. ఈ పోరాటానికి అన్ని రాజకీయ పార్టీల మిత్రులు మద్దతు తెలపాలని, బీసీలకు రాజ్యాధికారంలో వాటా దక్కే వరకు విశ్రమించబోమని ఆయన పునరుద్ఘాటించారు.

## గులాబీ గూటికి మాజీ మంత్రి..?

-**మొదటిపేజీ తరువాయి**
నినాదాలతో ప్రాంతం మారుమోగింది. తర్వాత కేటీఆర్, జీవన్ రెడ్డి మధ్య సుమారు గంటపాటు కీలక భేటీ జరిగింది. ఈ సమావేశంలో జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీలోకి రావాలని కేటీఆర్ అధికారికంగా ఆహ్వానించారు. ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో జీవన్ రెడ్డి గులాబీ కండువా కప్పుకునే అవకాశం ఉందని సమాచారం. అంతేకాకుండా, ఆయనకు పార్టీ సెక్రటరీ జనరల్ పదవి ఆఫర్ చేసినట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు. జీవన్ రెడ్డి చేరికతో ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని పార్టీ నాయకులు భావిస్తున్నారు. ఈ భేటీ రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే, కేటీఆర్ రాక సందర్భంగా స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. కార్యకర్తలు ఒక్కసారిగా ఎగబడటంతో తోపులాట జరిగింది. ఈ ఘటనలో అక్కడే ఉన్న మీడియా ప్రతినిధులకు స్వల్ప గాయాలు అయ్యాయి.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పట్టుబడిన రోలెక్స్ వాచీలు

**హైదరాబాద్, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్):**
శంషాబాద్ ఎయిర్ పోర్టులో అక్రమంగా తరలిస్తున్న ఖరీదైన వాచ్ లను స్వాధీనం చేసుకున్నారు సిఐఎస్ఎఫ్ పోలీసులు. గురువారం హైదరాబాద్ నుండి ముంబైలో షో కోసం తరలిస్తున్న 30 రోలెక్స్ వాచ్ లను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. మొత్తం వాచ్ ల విలువ రూ. 30 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. వాచీలు తీసుకెళ్తున్న ఇద్దరు ప్రయాణికులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు అధికారులు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు పోలీసులు.

## వరి కొనుగోలుపై కేంద్రానికి మంత్రి ఉత్తమ్ లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 09 (తీన్మార్ న్యూస్):**
వరి కొనుగోలు సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. రబి 2024-25కు 5 లక్ష మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ టార్గెట్ పెట్టాలని ఎఫ్‌సీఐ రా రైస్ టార్గెట్ తగ్గించాలని సూచించారు మంత్రి ఉత్తమ్. 8.45 లక్ష మెట్రిక్ టన్నుల రైస్ డెలివరీ ఇంకా పెండింగ్ ఉందని ఇప్పటికే గడువు ముగిసిన క్రమంలో మరో 60 రోజులు గడువు పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు ఉత్తమ్.
ఐదు శాతం బ్రోకెన్స్‌తో బాయిల్డ్ రైస్ సరఫరాకు మిల్లర్ల అంగీకారం తెలిపినట్లు పేర్కొన్నారు మంత్రి ఉత్తమ్. కేఎంఎస్ 2025-26కు బాయిల్డ్ రైస్ టార్గెట్ 20 నుంచి 40 ఎల్ఎంటీ లకు పెంచాలని డిమాండ్ చేశారు మంత్రి ఉత్తమ్. ఖరీఫ్ లో 71.86 ఎల్ఎంటీలు, రబిలో 95 ఎల్ఎంటీల ప్యాడీ అంచనా వేశామని అన్నారు ఉత్తమ్.పెరిగిన ఉత్పత్తికి సరిపడా టార్గెట్లు లేవని రాష్ట్రం ఆందోళనలో ఉందని అన్నారు. కేంద్రం టార్గెట్లు తగ్గించడంతో నిల్వలు పెరుగుతున్నాయని రైతులకు ఎంఎస్పీ కల్పించేందుకు నిరంతర కొనుగోలు అవసరం ఉందని అదనపు ప్యాడీతో రాష్ట్రంపై భారీ ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు. మరో 2 నెలల గడువు పెంచాలని కోరారు.

